

బ్యాడ్మింటన్లో రాణిస్తున్న పోలీస్ అధికారులు

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో రాణిస్తున్న వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన అదనపు డిసిపి పి.సంజీవ్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి యం.జితేందర్ రెడ్డిలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందనలు తెలియజేసారు. ఈ నెల 5నుండి7వ తారీఖు వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన 9వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు సత్తాచాటారు. ఈ పోటీల్లో 55సంవత్సరాల వయస్సు విభాగంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి జితేందర్ రెడ్డి మిక్సిండ్ డబుల్స్‌లో గోల్డ్ మెడల్ సాధించగా, సింగల్స్ విభాగంలో రన్నరప్ నిలవడంతో పాటు డబుల్స్ విభాగంలో అదనపు డిసిపి సంజీవ్ సంజీవ్‌తో కల్సి ఆడిన డబుల్స్ విభాగంలో జరిగిన ఫైనల్స్‌లో రన్నరప్ నిలిచారు. ఈ పోటీల్లో ఒక గోల్డ్‌తో పాటు రెండు సిల్వర్ పతకాలను సాధించినందుకుగాను ఈ సంవత్సరం మార్చ్‌లో హరియాణాలోని పంచాకుల జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయి మాస్టర్స్ బ్యాడ్మింటన్ పోటీలకు ఏసిపి జితేందర్ రెడ్డి ఎంపికైనాడు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ పోటీల్లో రాణించిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ అభినందించడంతో పాటు, రాబోవు రోజుల్లో మరిన్ని పతాకాలను సాధించడంతో పాటు నేటి తరం క్రీడాకారులకు అదర్శంగా నిలవాలని సూచించారు.

- వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము